


# పరదేశీ కథలు

## – చిట్టే సిద్ధ లలిత



- 120 –

## ఎడారిలో ఎండినపూలు

**చెంప ఛెళ్ళుమంది.** కళ్ళలో నీళ్ళు బొటబొటా కారాయి. చేత్తో చెంపను తడుముకుంది నీరజ. గుడ్లురిమి చూసే రోజారాణి భూతంలా కనపడటంతో భయపడి కళ్ళు నేలకు దించుకుంది. "మాట వినకుండా ఎక్కువ చేసావంటే మెడలు ఇంచుతా ముండా. ఏదో ఒక దొంగతనం కేసు పెట్టి జైల్లో తోయించేస్తా ఏమనుకున్నావో. తమాషా పడుతున్నావా? అంత పొగరు వుండేదానివి కొయేటికి ఎందుకొచ్చావు? ఇక్కడికి వచ్చాక చెప్పిన పని చెయ్యాల్సిందే. అది చెయ్యను, ఇది చెయ్యను అంటే కుదరదు. అర్థమయిందా..?"

అయింది అన్నట్లు తలూపింది నీరజ.

"ఏయ్ సుమిత్రా దీనికి ఈరోజు అన్నం పెట్టకండి. కొవ్వు దిగుతుంది" ఆర్డరేసి లోపలి గదిలోకి పోయింది రోజారాణి.

🦋🦋🦋

కింద కూర్చుని ఏడవసాగింది నీరజ.

"ష్ ఊరుకో. అది చూస్తే తిడుతుంది. కొట్టినా నీకు దిక్కులేదు. పొట్టకూటి కోసం వీసా కొనుక్కుని పరదేశానికి వచ్చాం. తప్పదు. ఏదో ఒక కువైట్ ఇంట్లో అది పనికి పెట్టేదాకా దాని మాట నువు వినాల్సిందే. లేకపోతే అది నరకం చూపిస్తుంది.

అదొక శాడిస్ట్. ఏడిస్తే ఒప్పుకోదు. నవ్వినా ఓర్చుకోదు. కొంచెం ఓపిక పట్టు. ఎవరో ఒకరు వచ్చి నిన్ను పనిమనిషిగా కొనుక్కుంటారు. తరువాత నీ కష్టం నీది. నీ సంపాదన నీది. ఇక్కడికి వచ్చేవాళ్ళు ఎన్నో బాధలు పడితేనే కానీ నిలబడలేరని తెలుసుకో. ఈ ఎడారిలో దినారాలు ఊరికే రావు. ఎంతో కష్టపడాలి.

ఒక్కోసారి ఎన్నో అవమానాలు, వేధింపులు, హింసలు వుంటాయి. అన్నీ సహిస్తేనే నిలబడగలం. ఈ ఆటలో ప్రాణాలు కూడా పోవచ్చు. చెప్పలేం.

ఒక్కసారి ఈ ఎడారిలోకి అడుగు పెట్టాక మనం నిమిత్తమాత్రులం. మన జీవితం మన చేతుల్లో వుండదు. తిరిగి ఇంటికి వెళతామో లేదో తెలియదు.

అన్నిటికీ సిద్ధపడితేనే ఇక్కడికి రావాలి. అన్నీ ఎదుర్కొని నాలుగు దినారాలు సంపాదించుకోవాలి. గుర్తుంచుకో."

హితబోధ చేసింది సుమిత్ర. "ఉహు నా వల్ల కాదు. నేను ఇంటికి పోతా" ఏడ్చింది నీరజ.

"పిచ్చిదానివా నువ్వు. చెప్తుంటే అర్థం కాదా. ఇదొక సాలెగూడు. నువ్వు తప్పించుకుని తిరిగి వెళ్ళడం అసంభవం.

నీ దారులన్నీ మూసుకుపోయాయి. కష్టమైనా నష్టమైనా ఈ ఎడారి దారుల్లో నువు సాగాల్సిందే" నచ్చచెప్పింది సుమిత్ర.

తల అడ్డంగా ఊపింది నీరజ.

"నా చేతులు చూడు. వంట చేస్తే బాలేదని వంకలు పెట్టి వాతలు పెట్టింది. ఏదో ఒకరోజు దాని నోటిపైన వాతలు పెడతాను చూడు" ఆవేశంగా పలికింది సుమిత్ర. ఆమె చేతులకున్న వాతలు చూసి భయంతో వణికిపోయింది నీరజ.

"అయ్యో ఇంత బాధను ఎలా భరించావ్ అక్కా.. ఇంత ఘోరమా. సాటి ఆడదై వుండి ఇంత కఠినంగా ప్రవర్తిస్తుందా.? దీనికి బుద్ధిచెప్పాలనే ఆలోచన నీకు రాలేదా" అమాయకంగా ప్రశ్నించింది నీరజ.

"అక్కడ అప్పులు చేసుకుని ఇక్కడికి వచ్చాక ఏజెంట్ ఏది చెప్తే అది చెయ్యాలి నీరజా. తిరిగి ఇంటికి పోయేదానికి నీకు కుదరదు. వడ్డీతో సహా తన పెట్టుబడి అంతా చెల్లించి పొమ్మంటుంది. ఇప్పటికిప్పుడు అంత డబ్బు ఎక్కడనుండి తెస్తావు" ప్రశ్నించింది సుమిత్ర.

ఏడవటం మానేసి సుమిత్ర మాటలను ఆశ్చర్యంగా వినసాగింది నీరజ.

"ఇది కూడా మనలాగే కువైట్ కి వచ్చింది. ఎన్నో కష్టాలు పడి రాటుదేలింది. తరువాత తెలివిగా వీసా ఆఫీస్ పెట్టుకుని పనిమనుషులను సప్లై చేస్తూ కోట్లు సంపాదిస్తోంది. ఇది కాకినాడలో పెద్ద షాపింగ్ కాంప్లెక్స్ కట్టింది. రాజమండ్రిలో ఇల్లు కొనుక్కుంది. మనలాంటి కద్దామాలను కువైట్ సేట్లకు అమ్మి లక్షలు సంపాదిస్తోంది. సరేలే లేచి కాస్త తిను. మనం మాట్లాడుకోవడం చూసిందంటే అరుస్తాది" నచ్చచెప్తూ వంటింట్లోకి పోయింది సుమిత్ర.

అంతటితో ఆగితే బానే వుండేది. కానీ అలా జరగలేదు. ఆ ఆగడాలకు అంతం లేకుండా పోయింది. కువైట్ సిటీలో వుండే రోజారాణి తమ్ముడు సెలవురోజున అక్క దగ్గరికి వచ్చిపోతుంటాడు. అక్క దగ్గర బాగా తిని కద్దామాలను వేధించి, ఏడిపించి పోతాడు. వాడొస్తున్నాడంటే అందరికీ హడలే. వాడు ఆ శుక్రవారం కూడా వచ్చాడు. వస్తూవస్తూ చేపలు తీసుకొచ్చి సుమిత్రకిచ్చి వండమన్నాడు. అక్కాతమ్ముడు మాటల్లో పడ్డారు. ఇంతలో గదులు ఊడ్చే నీరజ వాడి కంట్లో పడింది.

"ఎవరక్కా ఈ సుందరి అడిగాడు" నీరజనే చూస్తూ.

"నవాబ్ కా బేటీ నిన్ననే దిగింది. అమలాపురం పులస. కాళ్ళొత్తమంటే తెలియదందింది. బాగా గడ్డి పెట్టాను. ఇపుడిపుడే దారిలోకొస్తోంది" అంది నవ్వుతూ. "లేతగా వుంది దీని దగ్గర మసాజ్ చేయించుకోవాలక్కా" అన్నాడు తలెగరేస్తూ.

వింటున్న నీరజ చిగురుటాకులా వణికిపోయింది.

"అదెంత పని అడిగి చేయించుకోరా తమ్ముడూ. కాదని అది బతకగలదా తోలు తీయనూ" అంది దర్పంగా. టీలు అందిస్తున్న సుమిత్ర కూడా వాడికి మసాజ్ అనగానే భయపడింది.

వాడు తిని బలిసి నల్లగా పందిలాగా వుంటాడు. వాడికి మసాజ్ అంటే కొండలు పిండి చెయ్యడమే. ఆ అనుభవం సుమిత్రకు వుంది. జాలిగా చూసింది నీరజ వైపు.

"ఏయ్ పిల్లా గదులన్నీ ఊడ్చాక బెడ్ రూములోకి రా. నీతో పనుంది చెప్తా" కన్నుగీటాడు వాడు.

వాడి పేరు సత్యనారాయణ. వాళ్ళక్క ముద్దుగా నాని అని పిలుస్తుంది.

అక్కతో పాటూ వాడు కూడా కువైట్ లో దినారాలు వడ్డీలకిచ్చి, వీసాల వ్యాపారాలు చేసి అక్రమంగా సంపాదిస్తున్నాడు. డబ్బుతో పాటూ అహంకారము కూడా పెరిగింది. కళ్ళకు పొరలు కమ్మాయి. అక్క తెచ్చే కద్దామాల పైన వాడి కన్ను పడుతుంది.

వాళ్ళను వేధిస్తుంటాడు. దాడి చేస్తుంటాడు. నీరజ భయపడుతోంది. వాడిని ముట్టుకోవాలంటే అసహ్యమేస్తోంది. ఇక వాడి వళ్ళంతా తగులుతూ తడుముతూ మసాజ్ ఎలా చేయగలదు.

భయపడే నీరజ జడ పట్టుకుని గదిలోకి లాగాడు నాని. కెవ్వుమంది నీరజ.

సుమిత్రను కేకేసి "అర్జంటుగా దీనికి మసాజ్ చెయ్యడం నేర్పించు" అరిచాడు కోపంగా. సుమిత్రకు కోపం పొంగుకొచ్చింది. తమాయించుకుని వాడి కాళ్ళపై చేతులు వేసి వత్తసాగింది.

"గట్టిగా వత్తు" అన్నాడు దర్పంగా.

లోపల తిట్టుకుంటూ కన్నీళ్ళను దిగమ్రింగుకుంటూ వత్తసాగింది. చేతులు నొప్పి పుడుతున్నాయి. అయినా బాధను బిగపట్టుకుని వత్తసాగింది. ఉన్నట్టుండి వాడికి పిచ్చి లేచింది.

అది "చచ్చానురా నాయనా" అంటూ తల పట్టుకుని బయటికి పరుగులు తీసింది.

ఆ ఘోరం, పారుతున్న రక్తం చూడలేక కళ్ళు మూసుకుంది నీరజ.

అదే వూపులో నీరజ చేయి పట్టుకుని వెనక దారి గుండా బయటికి పరుగు తీసింది సుమిత్ర.

కలలోలా అనుసరించింది నీరజ.

ఈ లోపల మిగిలిన కద్దామాలు ఆ గదిలోకి పరిగెత్తుకొచ్చారు.

పరిస్థితిని చూసి భయపడి పోలీసులకు ఫోన్ చేసారు.

ఈ లోపల ఒక టేక్సి ఎక్కి కువైట్ సిటీకి దూరంగా ఎడారిలో వున్న జహ్రాకు వెళ్ళిపోయారు ఇద్దరూ.

అక్కడ సుమిత్రకు దూరపు బంధువైన పిన్ని, చిన్నాయన వున్నారు.

జరిగింది విని జాలితో వీళ్ళిద్దరినీ లోపల గదిలో దాచిపెట్టారు వాళ్ళు.

"ఏమే చెప్తుంటే నీక్కాదూ.. గట్టిగా వత్తలేవా" కోపంగా అరుస్తూ కాలితో సుమిత్ర గుండెలపై తన్నాడు వాడు.

"అమ్మా" అంటూ వెల్లకిలా కింద పడిపోయింది సుమిత్ర.

మూలనవున్న టేబుల్ అంచు తలకు తగిలింది. రక్తం ధారగా కారసాగింది. వాడి హృదయం కరగలేదు.

"ఏయ్ నీరజా చూసావు కదా ఇక నువ్వువత్తు" అంటూ ఆర్డరేసాడు. వాడేదో మత్తులో వున్నట్లున్నాడు. వాడి కళ్ళకు మైకమేదో కమ్మినట్లుంది.

నీరజకు వణుకొచ్చింది. అటు చూస్తే సుమిత్ర రక్తపు మడుగులో వుంది. ఇటు చూస్తే వీడి దౌర్జన్యం. ఏం చెయ్యాలో తోచలేదు. భయం కంటే మానవత్వమే గెలిచింది.

అటు తిరిగి సుమిత్ర దగ్గరికి వెళ్ళి చెయ్యి పట్టి ఆమెను పైకి లేపింది. పక్కనే వున్న నీళ్ళు తెచ్చి తాగించింది. ఒక టవల్ ను తెచ్చి సుమిత్ర తలకు చుట్టింది.

అంతసేపూ వాడు నీరజ చేసే పనులనూ ఆమెనూ ఆశ్చర్యంగా చూస్తున్నాడు. మాటను ధిక్కరించే ధైర్యం ఈ పిల్లకాకి నీరజకు ఎలా వచ్చిందా అని కళ్ళెర్రజేసి చూస్తున్నాడు వాడు.

ఒక నిముషమే.. కోపంతో పులిలా వాళ్ళిద్దరి మీదకి లంఘించాడు నాని.

"ఏమే నేను చెప్పిన మాట వినవా" అంటూ నీరజ చెంప మీద కొట్టాడు.

జింకపిల్లలా బెదిరిపోయింది నీరజ.

సుమిత్ర పైకి లేవబోయింది. అదే వూపులో ఆమెను వెనక్కి తోసాడు. మరలా కింద పడిపోయింది సుమిత్ర.

ఈసారి బోర్లా పడటంతో ముక్కు అదిరి రక్తం రాసాగింది.

రక్తంతో తడిసిన ఆమె ముఖం భయం గొలుపుతోంది. వాడి హృదయం కరగలేదు. నీరజను పైకిలేపి తమకంతో తనమీదకు లాక్కో సాగాడు. కెవ్వుమంది నీరజ. వదిలేయమని ప్రాధేయపడసాగింది.

"జున్నుముక్కలా నోరూరిస్తున్నావు. నీ అందంతో మతి పోగొడుతున్నావు. ముందు నా కోరిక తీర్చు. తరువాత నిన్ను పెద్ద షేకుల దగ్గరికి పంపిస్తా. షేకులు ఇచ్చే దినారాలు, బహుమతులతో ఇద్దరం బ్యాగులనూ బ్యాంకులనూ నింపుకోవచ్చు. మాట విను బాగుపడతావ్" అంటూ మంచం మీదికి తోసి ఆంబోతులా మీద పడుతున్నాడు.

దూరంగా తోసేస్తోంది నీరజ. శక్తి సరిపోవడం లేదు.

వాడు నీరజ వంటిపైనున్న బట్టలన్నీ లాగేస్తున్నాడు. ఆమె బట్టలు చిరిగి పోతున్నాయి. బేల అయిన ఒక స్త్రీ ప్రతిఘటన కామాంధుడైన మగవాడి బలాన్ని అధిగమించలేకపోతోంది.

ఇంతలో "అయ్యబాబోయ్ చచ్చాను" అంటూ తల పట్టుకుని కూలిపోయాడు వాడు. ఏం జరిగిందో అర్థం కాలేదు.

వెనక అపరకాళిలా సుమిత్ర నిలబడి వుంది ఆమె చేతిలో ఇనుప రాడ్ వుంది.

వాడి కేకలు విని రోజారాణి పరిగెత్తుకొచ్చింది. కింద పడివున్న తమ్ముడిని చేతిలో ఇనుప రాడ్ ను పట్టుకుని వున్న సుమిత్రను చూసి గుండెలు బాదుకుంది. సుమిత్ర మీదపడి కొట్టసాగింది. అది పెట్టిన హింస గుర్తొచ్చిందేమో సుమిత్ర రెచ్చిపోయింది. అదే రాడ్ తో దాని తలమీద కూడా కసిగా బాదింది.

అలా ఆర్నెల్లు గడిచిపోయాయి. సుమిత్ర గాయాలు తగ్గుముఖం పట్టాయి.

బితుకుబితుకుమంటూ గాలీ వెలుతురు చొరపడని గదుల్లో తలదాచుకుంటూ సుమిత్ర పిన్ని వండి పెట్టే భోజనాన్ని తింటూ భయంతో కాలం గడప సాగారు. కానీ ఎన్నాళ్ళని దాచగలరు? ఎన్నేళ్ళని వెలుగు చూడకుండా ఆ ఇరుకు గదుల్లో కాలం గడపగలరు?

పరదేశంలో సాధ్యమేనా? బాగా ఆలోచించి ఇండియన్ ఎంబసీకి వెళ్ళి జరిగిందంతా చెప్పి క్షమాభిక్ష కోరడమే ఈ సమస్యకు పరిష్కారమని భావించారు వాళ్ళు.

ఎంబసీ అర్థం చేసుకుని క్షమించి ఇండియాకు పంపిస్తే ఇంటికి వెళ్ళి పోవాలని నిశ్చయించుకున్నారు.

ఒకరోజు ఇద్దరూ ముఖం కనబడకుండా బురఖా వేసుకుని ఇండియన్ ఎంబసీకి చేరుకున్నారు. రోజారాణి ఆమె తమ్ముడు చేసిన దురాగతాలను ఏకరువు పెట్టారు. విధిలేని పరిస్థితిలో ఇలా చేయాల్సి వచ్చిందని విన్నవించుకున్నారు.

ఎంబసీ వారి బాధను అర్థం చేసుకుంది. వీరి తరపున కువైట్ పోలీస్ స్టేషన్ కు ఒక విన్నపాన్ని పంపించింది.

స్వయంగా ఎంబసీ జోక్యం కల్పించుకోవడంతో వెళ్ళి రోజారాణి నివసించే ఇంటిని చెక్ చేసారు వాళ్ళు. అక్కడ వుండే కద్దామాలను విచారించి నిజాలను రాబట్టారు.

రోజారాణి, ఆమె తమ్ముడు నాని చేసిన దుర్మార్గాలన్నీ వెలుగు చూసాయి. పరదేశంలో చట్టానికి వ్యతిరేకంగా వీసా బిజినెస్ చేస్తూ, వడ్డీ వ్యాపారాలతో అన్యాయంగా సంపాదిస్తూ అక్రమాలకు పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకోవాల్సిందిగా కోర్టు ఆర్డర్స్ జారీ చేసింది.

సుమిత్రను, నీరజను అక్కడే కువైట్ లో వుండి ఏదో ఒక పని చేసుకోమని చెప్పింది.

ఎంతో మందిని హింసించిన రోజారాణికి ఆమె తమ్ముడు నానికి ఆరేళ్ళ జైలు శిక్షను విధించారు.

ఏ సౌకర్యాలూ లేకుండా ఆరేళ్ళు జైల్లో చిప్పకూడు తినేసరికి వారికి బుద్ధి వచ్చింది. శిక్షాకాలం ముగిసాక పాస్పోర్టుపై ఎర్రముద్ర వేసి ఇద్దరినీ ఇండియాకు పంపించేసారు.

ఇక గల్ఫ్ దేశాలకు తిరిగి రాకుండా బ్యాన్ చేసారు.

పరదేశంలో విర్రవీగుతూ దుర్మార్గానికి ఒడిగడితే ఏదో ఒకరోజు పాపం పండక మానదు. తగిన మూల్యం చెల్లించక తప్పదు.

(మరోకథ వచ్చేనెలలో)

COMMENTS